


# ప్రజాజ్యోతి

# మహబూబ్‌నగర్

## నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

ఆదివారం 12 అక్టోబర్ 2025 | పేజీలు : 10

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



ఎమ్మెల్యే, మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్ , బిజేపి నుంచి మండల ఓబిసి అధ్యక్షులు గోపి తదితరులు

వివిధ పార్టీలకు చెందిన 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, మంత్రి

పార్టీ కోసం పనిచేస్తా : మైత్రి యాదయ్య

పార్టీలో సముచిత స్థానం ఉంటుంది: ఎమ్మెల్యే, మంత్రి

42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం

## రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



# ప్రాజెక్టు పనుల్లో నాణ్యత లోపం



పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్ చెరువు కట్ట ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర కోతలకు గురైంది. కిష్టారం గ్రామ పరిసరంలోని సర్వే నంబర్లు 27, 28, 30ల ప్రాంతంలో కట్ట విభాగం భారీ ఎత్తున కోతలకు గురవడంతో మట్టిపెళుసు బయటపడింది, అనేక చోట్ల పెద్ద పెద్ద లోయలు ఏర్పడి కట్ట ఆకారమే మారిపోయినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, తగిన పర్యవేక్షణ లేకపోవడం, తక్కువ స్థాయి మట్టి, రాళ్లు వాడటం వంటి కారణాలతోనే కట్ట దెబ్బతిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# పేట లో అట్టహాసంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు

ఆకట్టుకున్న పథ సంచలన్

అడుగడుగునా పూలతో ఘన స్వాగతం

రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ

సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్

పళ్ళ హనుమాన్ మందిరం నుంచి శ్రీ గార్డెన్ వరకు కొనసాగిన పథ సంచలన్





# మెనూ ప్రకారం భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

నవాబ్ పేట మండలం రుద్రారం, ఎన్మన్ గండ్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన

ఎన్మన్ గండ్ల బి.సి.బాలికల సంక్షేమ వసతి గృహం మధ్యాహ్నం భోజనం పరిశీలన, మెనూ పాటించకపోవడం తో వసతి గృహ సంక్షేమ అధికారిణి పై చర్యలకు ఆదేశం

రుద్రారం గ్రామం లో వర్షపు నీరు ప్రవహించిన డ్రైన్, చౌకధర దుకాణం, ఎన్మన్ గండ్ల గ్రామం లో చెరువు, బి. సి బాలికల వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

# బీసీ రిజర్వేషన్లపై స్టే పాపం బిజెపి, బీఆర్ఎస్ పార్టీలదే

మాజీ మంత్రి చిత్తరాంజన్ దాస్

**కల్వకుర్తి, అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల స్పందిస్తూ శనివారం మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర అనంతరం నుండి కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎప్పుడు అంశాన్ని లేవనెత్తిన కోర్టు వేదికగా బిజెపి అడ్డుకుంటూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై మొన్న మండల్ కమిషన్ విషయంలో నిన్న హైకోర్టు స్టే విధించిన అంశంలో కూడా బిజెపి బీసీలపై విషం కక్కుతుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దృఢ సంకల్పంతో అసెంబ్లీ వేదికగా బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయడంతో పాటు చట్టబద్ధంగా గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్ ను పంపడం జరిగింది, నాటి నుండి నిన్న హైకోర్టులో జీవో నెంబర్ 9 పై స్టే విధించే వరకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ కుట్టిల బుద్ధిని ప్రదర్శిస్తూ అడ్డుకున్నాయని అన్నారు. నాడు వీపీ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడైనా నేడు నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటికైనా బిసి రిజర్వేషన్ల పెంప విషయంలో అడ్డుపడింది అడ్డుకున్నది బిజెపి పార్టీ మాత్రమే అని, మొదటి నుండి బిజెపి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ బీసీల ప్రయోజనాల విషయంలో మాత్రం బద్ధ శత్రువులుగా చూస్తూ గత 30 సంవత్సరాలుగా బీసీ రిజర్వేషన్ల శాతం పెంచకుండా విశ్వ ప్రయత్నం చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు 33% రిజర్వేషన్లు ఉంటే, బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు కేవలం 20 శాతమే రిజర్వేషన్లు కల్పించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1500 మంది



విద్యార్థులు అమరులు కావడం జరిగింది, వారి బలిదానాల ఫలితంగానే అధికారంలోకి వచ్చిన కెసిఆర్ దళిత వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని దళితుల అభివృద్ధిని విస్మరించారని అన్నారు. కెసిఆర్ పాలల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ సర్వనాశనం అయిందని దుయ్యపట్టారు. కెసిఆర్ పాలనలో బలహీన వర్గాల నుంచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచులు ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. మీ బిడ్డ కవిత బిఆర్ఎస్ పార్టీ బీసీలకు ఏమి లాభం చేయలేదని పత్రిక ముఖంగా నిలదీశారని గుర్తు చేశారు. దేశంలో అభివృద్ధి కాంగ్రెస్తోనే జరిగిందని, శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల వంటి ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశంలో బలహీన వర్గాలకు దళితులకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇచ్చి వారి సంక్షేమ కోసం కృషి చేస్తుందని తెలిపారు. బీసీ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ బీసీలకు ఏం మాత్రం సహాయం చేశారని నిలదీశారు. కెసిఆర్ గ్రామీణ ప్రాంతాలను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బలహీనవర్గాలకు వ్యతిరేకమని తెలిపారు. బిజెపి ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో మార్పు చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో బీసీ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య గౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసి రిజర్వేషన్ల కోసం బంద్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న తెలంగాణ బంద్కు పిలుపునిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బంద్కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తనకు తెలియజేశారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.బీజేపీ నేతలను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైకోర్టు స్టేకు నిరసనగా, అలాగే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని నిరసిస్తూ రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చామని అన్నారు. 22 బీసీ సంఘాలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హైకోర్టు స్టే విధించడం సరికాదని ఆయన అభిప్రాయ పడ్డారు. తమ బంద్కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. వ్యవస్థల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ బంద్ అని స్పష్టం చేశారు. బీసీలను చిన్నచూపు చూస్తున్నారని, అందుకే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.

## రేవంత్ పులి కాదు పిల్లి...

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.

# విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవార్చు కోవాలి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత**




పెద్దపల్లి : విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక క్రమశిక్షణ అలవరుచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకో వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. అంతర్జా తీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. టెక్నాలజీ ని అందిపుచ్చుకొని మంచి చెడు తెలుసుకోవాలని, మహిళలపై సమాజంలో జరుగుతున్న అ న్యాయాలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. టీచర్లకు, తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు స్నేహపూర్వక సంబందాలు ఉండాలని బ్యాడ్ టచ్, గుడచ్ లపై ప్రతి ఒక్కరు తెలుసుకొని వారితో చర్చించాలన్నారు. స్త్రీలు కరాటే, మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సాదించి ఎవరికి వారు స్వీయ నియంత్రణ టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం జడ్జి స్వప్నారాణి మాట్లాడుతూ మొక్కుబడిగా కాకుండా తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా చదివి రాష్ట్రానికి, దేశానికి గర్వపడేలా పేరు ప్రఖ్యాతులు సాధించాలని తెలిపారు. సైబర్ క్రైం మోసాలు, డ్రగ్స్ తో జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్ లో మహిళల పాత్ర, దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము దేశ సేవలో మహిళల పాత్రలను గుర్తు చేసి ఉత్సాహం నింపారు. అనంత రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి విద్యార్థులు స్వయంగా గీసిన ఆమె రూపాన్ని జ్ఞాపికగా అందించడంతో జడ్జి సంతోషం తో పిల్లలను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- ఎమ్మెల్యే, మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్ , బిజెపి నుంచి మండల ఓబిసి అధ్యక్షులు గోపి తదితరులు
- వివిధ పార్టీలకు చెందిన 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, మంత్రి
- పార్టీ కోసం పనిచేస్తా : మైత్రి యాదయ్య
- పార్టీలో సముచిత స్థానం ఉంటుంది: ఎమ్మెల్యే, మంత్రి
- బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం

**మహబూబ్ నగర్ అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బిసి సామాజిక వర్గానికి చెందిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్ మరియు హన్వాడ మండల బిజెపి (ఓబిసి ) అధ్యక్షులు గోపితో పాటు సుమారు 500 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మహబూబ్ నగర్ నగరంలోని క్రౌన్ ఫంక్షన్ హాలు లో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, బిసిల ఆత్మగౌరవం కోసం పనిచేసే పార్టీ అని, పేదల కోసం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. వీరి చేరిక వలన కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరుగుతుంది అని అన్నారు. అనంతరం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించి, న్యాయం కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి మైత్రి యాదయ్య అని, ఇలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభసూచకం అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదయ్యకు ఇతర నాయకులకు సముచిత స్థానం ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టపరంగా అన్నింటినీ అధిగమించి, ఎన్నికలకు పోతే అది జీర్ణించుకోలేక కొందరు కోర్టుకు పోయారని, ఇది చాలా బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ



ముఖ్యమంత్రి నేతృత్వంలో, బిసి మంత్రులు సుప్రీంకోర్టులో పోరాటం చేసైనా రిజర్వేషన్ అమలు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. సోనియా గాంధీ 2004 ఎన్నికల కంటే ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాట ఇచ్చారని ఆ మాట ప్రకారం 2014 లో పార్లమెంటులో బిల్లు పెట్టి అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ అండగా నిలబడ్డారని ఆయన చెప్పారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ద్వారా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు అసెంబ్లీలో చర్చించి, ఆర్డినెన్సును తెచ్చి జీవో జారీ చేసింది అని ఆయన గుర్తు చేశారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కృతనిశ్చయంతో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, గోపాల్ యాదవ్, శాంతన్న యాదవ్,హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ నాయకులు సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్ , గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, క్రిస్టియన్ మైనారిటి పట్టణ అధ్యక్షులు సామ్యెల్ దాసరి, రమేష్ యాదవ్, లీడర్ రఘు, గోవింద్ యాదవ్, యాదన్న యాదవ్, చర్ల శ్రీనివాసులు, వర్ధ రవి, పులిజాల రవికిరణ్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలనియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

మాజీ ఎంపిటిసి చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి

తర్నికల్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**కల్వకుర్తి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలుది కీలక పాత్ర అని మాజీ ఎంపీటీసీ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారంకల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు లేక దొంగతనాలు,ప్రమాదాలు జరుగుతున్నాయి,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, స్వీయారక్షణ కోసం, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చున్నారు.నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సామాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం



ఉంటుందనికాబట్టి దృష్టిలో ఉంచుకొని తన సొంత డబ్బులు (7 లక్షలు) ఏడు లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు పవన్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నిజాముద్దీన్,ప్రశాంత్, జహంగీర్, యూసుఫ్, కావాలి మల్లేష్, సుధాకర్, హుస్సేన్,మహేష్, కొండల్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


## శాగాది శాంతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన.

కుడికిళ్ల సింగల్ విండో డైరెక్టర్.జూపల్లి రఘుపతిరావు.



**కొల్లాపూర్ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి.** కుడికిల్ల గ్రామానికి చెందిన శాగాది శాంతమ్మ అనారోగ్య సమస్యతో మరణించారు విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో.మాజీ వార్డ్ మెంబర్స్ రాసాల మూర్తి, శ్రీరాములు, కుడికిల్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఆరేపల్లి హరికృష్ణ దుబాయ్ స్వామి, బోడ మల్లేష్ యాదవ్, నల్లవతుల కళ్యాణ్, రాజేష్,వెంకటేష్, పాల్గొన్నారు.

## చర్లకోల లక్ష్మమ్మ ఏక దశ దిన కర్మలో పాల్గొన్న మాజీ మంత్రులు



మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మాతృమూర్తి కీ.శే.చర్లకోల లక్ష్మమ్మ ఏకాదశదిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో కీ.శే.చర్లకోల లక్ష్మమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి పట్నం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బాధ్యత ప్రజల వద్దకే.

సామాజిక కార్యకర్త. ఆకున మోని చంద్రయ్య యాదవ్.



**కొల్లాపూర్ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి.** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల అధికారి సీ.ఈ.సీ విధించిన ఎన్నికల కోడ్ వాయిదా. కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఆకుమోని చంద్రయ్య యాదవ్. గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా మన ఊరు మన బాధ్యత అంటూ ప్రజల వద్దకే ఆకునమోని చంద్రయ్య యాదవ్. సామాజిక కార్యకర్తగా గ్రామంలో గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టి, ప్రజల సమస్య పైన నిరంతరం పోరాటం చేస్తూ గ్రామ సమస్యలు ప్రభుత్వానికి తెలియపరిచేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నాటి నుండి నేటి వరకు నెరవేర్చలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, ఆరు గ్యారంటీల పథకాలు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తేనే ఉంటాను. మన ఊరు మన బాధ్యత కార్యక్రమాన్ని తేదీ 13/10/2025 సోమవారం నాడు ప్రారంభించి, గ్రామంలో పలు సమస్యల పైన పోరాటం చేస్తానని మాట్లాడారు. గ్రామాభివృద్ధి ప్రజల సంక్షేమ కోసం నిర్వహించే మన ఊరు మన బాధ్యత కార్యక్రమం ప్రజల వద్దకే కార్యక్రమానికి గ్రామ ప్రజల సహాయ సహకారాలు ఉండాలని కోరుకుంటున్నాను.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

- నవాబ్ పేట మండలం రుద్రారం, ఎన్మన్ గండ్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన
- ఎన్మన్ గండ్ల బి.సి.బాలికల సంక్షేమ వసతి గృహం మధ్యాహ్నం భోజనం పరిశీలన, మెనూ పాటించకపోవడం తో వసతి గృహ సంక్షేమ అధికారిణి పై చర్యలకు ఆదేశం
- రుద్రారం గ్రామం లో వర్షపు నీరు ప్రవహించిన డ్రైన్, చౌకధర దుకాణం, ఎన్మన్ గండ్ల గ్రామం లో చెరువు, బి. సి బాలికల వసతి గృహం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ నవాబ్ పేట మండలం రుద్రారం, ఎన్మన్ గండ్ల గ్రామాల్లో పర్యటించారు. నవాబ్ పేట మండలం ఎన్మన్ గండ్ల గ్రామం లో బి.సి.బాలికల సంక్షేమ వసతి గృహం ను తనిఖీ చేశారు.వసతి గృహం లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ పాటించక నీళ్ళ సాంబార్ తో, కూరగాయలు లేక భోజనం గమనించిన కలెక్టర్ వసతి గృహ సంక్షేమ అధికారిణి ని పై చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఆదేశించారు. మెనూ పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించారు. కోస్గి భవాని ఇంటి నిర్మాణ పరిశీలించి ఆమె తో కలెక్టర్ మాట్లాడి ఇంటి నిర్మాణం, ఎంత ఖర్చు అవుతుంది తదితర విషయాలు తెలుసుకున్నారు. గ్రామంలో చెరువు ను పరిశీలించారు. వర్షాలు వలన చెరువులు నిండి ప్రవహించే నీటి ప్రవాహం అధికారులు గమనించి అప్రమత్తంగా ఉంటూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రుద్రారం గ్రామంలో డ్రైన్ పరిశీలించారు. రెండు రోజుల క్రితం గ్రామంలో డ్రైన్ వర్షాల వలన నీరు ప్రవహించి ఇండ్లల్లో రావడం జరిగిన విషయం తెలిసిందే. గ్రామంలో చౌక ధర దుకాణం ను తనిఖీ చేశారు. బియ్యం పంపిణీ పరిశీలించారు. చౌక ధర దుకాణం పరిశుభ్రంగా ఉంచాలని డీలర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గురుకులలో కార్యక్రమం






**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** విజన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నారాయణపేట జిల్లా కేంద్రంలోని గురుకుల కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కో ఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. మరియు జనవరి 26 నాటికి నారాయణపేట జిల్లాను బాల్య వివాహ రహితం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. విజన్ సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భారతదేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250కి పైగా లు ప్రభుత్వ, పోలీస్ మరియు ఇతరుల మద్దతుతో గత రెండేళ్లలో దాదాపు 4 లక్షల బాల్య వివాహాలు నిరోధించడం లో సహాయ పడిందన్నారు అలాగే గ్రామాలలో పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించొద్దని పూజారులు పాస్టర్ మరియు ఇతరుల కు సూచనలు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ స్టాఫ్ అశోక్ రమేష్ శైలజ స్వప్న మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## వంద పడకల ఆస్పత్రిలో కొండచిలువ

-భయాందోళనలో ఉన్న వైద్యులు,రోగులు

-పట్టించుకోని అధికారులు

-వైద్యులకు రోగులకు ఏమైనా అయితే అధికారులదే బాధ్యత



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 11:** అలంపూర్ చౌరస్తా లో ఉన్నటువంటి 100 పడకల ఆసుపత్రిలో గత రెండు మూడు రోజుల నుండి కొండచిలువ పాము సంచరిస్తూ ఉంది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రిలో భయాందోళన చెందుతున్న రోగులు, వైద్యులు.అధికారులు హాస్పిటల్ కు ఎన్నోసార్లు వస్తూ పోతూ ఉన్నారు గాని వారి వలన ఏమాత్రం ఊపయోగం లేదు. హాస్పటల్ లో అడుగుపెడితే సమస్యలు వారికి కనిపచవా ఒకవేళ కనిపిస్తే మనకెందుకు అని అనుకుంటున్నారా ప్రజల సమస్యలు పట్టవా అంటున్న ప్రజలు శనివారం ప్రభుత్వ హాస్పిటల్లో భారీ కొండచిలువ వచ్చింది ఇంకా మరే ఇతర జంతువులు అయిన రావచ్చు వంద పడకల ఆసుపత్రి ఆవరణలో చుట్టూ కంపచెట్లతో ఉండగా ఆ కంప చెట్లలో ఎలాంటి జంతువులు ఉన్నావో ఎలాంటి విషపూరితమైనటువంటి ఉన్నాయో అర్థం కాని స్థితిలో ఉంది అని భయపడుతున్నారు కాబట్టి హాస్పటల్ ఆవరణంలో లైట్లు అమర్చాలని నెత్తినోరు కొట్టుకున్న ఇటు సంబంధిత శాఖ కానీ కలెక్టర్ కానీ పట్టించుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. శనివారం రాత్రి ఆ చీకట్లో నుంచి ఓ పెద్ద కొండచిలువనే వచ్చింది. దీంతో ఆసుపత్రి సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు.ఇలా రోగుల ఉండాల్సిన ఆసుపత్రిలో ప్రమాదకరమైన జంతువులు సంచరిస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సి వస్తుంది. ప్రజలు అంటున్నారు అధికారులు స్పందించి ఆస్పటల్ ఆవరణంలో లైట్లు వేయాలని కోరుతున్నారు రోగులకు ఏమైనా జరుగుతే అధికారులు ఇదే బాధ్యత అని అంటున్న ప్రజలు మరియు రోగులు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ గారు ఈరోజు కనకదుర్గ నవాబుపేట, సురేష్ బోయపల్లి, భాను భూత్పూర్, లిక్ష్మినరసింహ అడ్డకల్, శ్రీరామ గండీడ్, లక్ష్మి బాలాజీ మహమ్మాదాబాద్ రైస్ మిల్లులను తనిఖీ చేయడం జరిగింది. ఖరీఫ్ 2024-25 మరియు సి ఎం ఆర్ పెండింగ్ రైస్ మిల్లులు 24 గంటలు నడిపించి అనుకున్న సమయానికి డెలివరీ చేయాలని రైస్ మిల్స్ యాజమాన్యాని ఆదేశించారు. అలాగే ఖరీఫ్ 2024-25 కు సంబందించి మన జిల్లా 92% డెలివరీ చేయడం జరిగింది మిగిలిన 8% పూర్తి చేయాలని రైస్ మిలర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లాలో గల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లను పెండింగ్ ఎక్కువ గల రైస్ మిల్లులను ప్రతి రోజు సందర్శించి డెలివరీ అయేవిధముగా చూడాలని ఆదేశించారు.

## కుండే గణేష్ కు శుభాకాంక్షలు తెలిపిన బోల్గం దివాకర్ గౌడ్



**కల్వకుర్తి,అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడిగా నియమితులైన కుండె గణేష్ ను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో యువ నాయకుడు దివాకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రలో యువ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున విద్యార్థి.. నిరుద్యోగ యువత తరుపున అండగా ఉండి పోరాడాలని సూచించినట్లు చెప్పారు.

## 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత:

ధన్వాడ ఎస్సై- 2 సురేష్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా నర్వ మండలంలో పలు గ్రామాల్లో రైస్ సేకరించి కర్ణాటక తీసుకెళుతున్న బొలెరో డ్రైవర్ నరేందర్ శాంతన్న, తిరుమలాయపల్లి గ్రామం, మదనాపురం. ఓనర్ బాలరాజు నాగప్ప,కాలనీ, మక్తల్ 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని పంచనామా అనంతరం డ్రైవర్, ఓనర్ల లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ధన్వాడ ఎస్సై - 2 సురేష్ తెలిపారు.ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన రవాణా చేసిన ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు

# ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ





-రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి

-లాభదాయకం కానున్న వ్యవసాయ రంగం

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 11ప్రజా జ్యోతి** దేశ వ్యాప్తంగా వెనుకబడిన 100 జిల్లాల లోని రైతుల వ్యవసాయానికి చేయూతనందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం జిల్లా రైతాంగానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శనివారం రాజధాని ఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రధాని నరేంద్రమోడి వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషియోజన పథక కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మావిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనకరంగా ఉండేలా 11 శాఖలలో అమలులో ఉన్న 36 పథకాలను సమ్మిళితం చేసి ఈ పథకం అమలు కానుందని అన్నారు.ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం రైతులకు ప్రయోజనాలను అందిస్తుందని, పంట దిగుబడిని పెంచేందుకు ఆధునిక పద్ధతులలు, మెరుగైన నీటిపారుదల పద్ధతులను ప్రోత్సహిస్తుందని మార్కెట్ యాక్సెస్ ను పెంచడం మరియు వైవిధ్యభరితమైన పంటల నమూనాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలకు మద్దతు ఇస్తుందని తెలిపారు. వాతావరణ మార్పు ప్రభావాలను పంట నష్టాలను తగ్గించడానికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టబడతాయని అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నీటిలభ్యతతో సంవత్సరానికి మూడు పంటలను పండించే అవకాశం పుష్కలంగా ఉందన్నారు .ఖచ్చితమైన వ్యవసాయ సాధనాలను స్వీకరించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరిగి త్వరగా పాడైపోయే వస్తువుల వృధాను తగ్గించడానికి గ్రామస్థాయిలో నిల్వ,నీటిపారుదల మరియు సరఫరా గొలుసు లాజిస్టిక్‌లను బలోపేతంచేస్తూ చిన్న-సన్నకారు రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతుందని, వ్యవసాయం తోపాటు అనుబంధ రంగాలైన పశువులు, గొర్రె, మేకలు, కోళ్ల పెంపకాన్ని చేపడితే మరింత లాభాలు పొంద వచ్చున్నారు. ఉమ్మడి జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు ,రైతుల ఆదాయం రెండు రెట్లు పెంచేందుకు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ధన్ ధాన్య కృషి యోజన పథకం సహకరిస్తుందని,ఈ పథకం అమలుకు నాగర్ కర్నూల్ జిల్లా మొదటి దశలో ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేశారు శనివారం .న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో జరిగిన ప్రత్యేక కృషి కార్యక్రమంలో వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన కోసం ఎంపిక చేసిన 100 జిల్లాల్లో అమలు చేయనున్న ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజన పథకం పప్పు ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేలా పప్పు ధాన్యాల స్వయం-సమృద్ధి మిషన్ అనే రెండు పథకాలను ప్రారంభించారు .వ్యవసాయం, అనుబంధ రంగాల్లో మొత్తం రూ.42,000 కోట్లకు పైగా విలువైన రెండు పథకాలు, పలు ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగాఉంటుందని, వ్యవసాయం, రైతుల పాత్ర దేశాభివృద్ధిలో ప్రదానమని చెప్పారు. మా ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని వ్యవసాయ రంగంలో నేడు 2 పథకాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఏ పథకం ప్రారంభించినా పేదలను రైతులను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నారు. అంతకుముందు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతులకు పథకం ద్వారా లబ్ధి చేకూరే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్,జిల్లా విజయ డైరీ డిడి, వివిధ శాఖల అధికారులు,వ్యవసాయ అధికారులు,రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన రామాపురం నిర్మల నిరంజన్ గౌడ్.



**కొల్లాపూర్ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి.** భారత రాష్ట్ర సమితి పార్టీ భవనంలో కేటీఆర్ ను కలిసిన రామాపురం గ్రామానికి చెందిన నిర్మల నిరంజన్ గౌడ్. (హైదరాబాదులో సివిల్ కాంట్రాక్ట్ గా) నిర్మల నిరంజన్ గౌడ్ పనిచేస్తుంటారు. కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామానికి చెందిన నిర్మల నిరంజన్ గౌడ్ సొంత గ్రామంలో తన వంతుగా గ్రామ అభివృద్ధి కై టెంపుల్ను నిర్మించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కుటుంబ సభ్యులతో కలిశారు. అదేవిధంగా మాజీ మంత్రి హరీష్ రావును. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కలవడం జరిగింది.వారితోపాటు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. కొమ్ము గోపాల్ యాదవ్ ఉన్నారు.

## తప్పిపోయిన రమేష్ నాయక్ ను పట్టుకున్న పోలీసులు

గత నెల 28తేదీన తప్పిపోయిన రమేష్ నాయక్

డబ్బుల ఇవ్వాలనే ఒత్తిడితో పారిపోయినట్టు పోలీసుల ముందు తెలిపిన రమేష్ నాయక్

17 పేజీలలో ఆత్మహత్య చేసుకుంటున్నట్టు రాసుకున్న రమేష్ నాయక్ ఆత్మకథ

దొంగ బంగారం, మత కలహాలు అనే అంశాలు అన్ని అబద్ధం:కోస్గి సీఐ సైదులు

రమేష్ నాయక్ ను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తాం

ఈ అంశంలో బాధితులైన ప్రతి ఒక్కరిపై చట్టరితంగా చర్య తీసుకుంటాం: మద్దూర్ పోలీసులు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్11:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో గత 28 వ తేదీన కంటి ఆస్పత్రి నిర్వహిస్తున్న రమేష్ నాయక్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటానని 17 పేజీల మరణ వాంగ్మూలం రాసి కనిపించకుండా పోయిన సంఘటన సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.తండ్రి దామ్లనాయక్ ఫిర్యాదు మేరకు మద్దూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని పోలీసులు 3 బృందాలుగా విడిపోయి రమేష్ నాయక్ ను వెతకడం జరిగిందని సీఐ సైదులు మద్దూర్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో శనివారం రోజు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ సైదులు మాట్లాడుతూ రమేష్ నాయక్ అనే వ్యక్తి మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కంటి ఆసుపత్రిని నిర్వహిస్తున్నాడని ఇందులో భాగంగా స్నేహితుడై రామచంద్రయ్యకు గత కొన్ని నెలల క్రితం రిజ్వాన్ అనే వ్యక్తి దగ్గర డబ్బులు ఇప్పించడం జరిగిందని దానికి రమేష్ నాయక్ అనే తను సాక్ష్యంగా ఉన్నట్టు తెలిపారు. రామచంద్రయ్య 2025 మే 23 నా ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, రామచంద్రయ్యకు ఇచ్చిన డబ్బులకు సాక్ష్యంగా ఉన్న రమేష్ నాయక్ ను డబ్బులు ఇచ్చిన వ్యక్తి రిజ్వాన్ వాళ్ళ సోదరులు తాజోద్దీన్ డబ్బులు రమేష్ నాయక్ ను ఇవ్వాలని కోరగా లేకుంటే తనే తీసుకున్నట్టు ప్రామిసరీ నోట్ రాసి ఇవ్వమని రమేష్ నాయక్ పై ఒత్తిడి తీసుకొచ్చి డబ్బులు ఒప్పందం చేసుకున్నారని, ఇందులో భాగంగా రమేష్ నాయక్ కూడా డబ్బులు ఇవ్వకపోవడంతో రిజ్వాన్ వాళ్ళ సోదరులు తాజుద్దీన్ తీవ్ర ఒత్తిడి చేశారని దాని కారణంగానే తను 3 రోజులపాటు 17 పేజీలు ఆత్మహత్య చేసుకుంటానని రాసి తన సన్నిహిత స్నేహితులైన ఆరుగురికి పంపడం జరిగిందని వారు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా అంశంగా మారిందని సిఐ సూచించారు. చిన్నస్వామి అనే స్నేహితుడి ద్వారా తిరుపతి మరియు శ్రీశైలం వెళ్తానని చెప్పి నారాయణపేట దాకా వదిలేయమని చెప్పగా చిన్నస్వామి యధావిధిగా అక్కడ వదిలేసి వెళ్లిపోయాడని రమేష్ నాయక్ మాత్రం హైదరాబాద్ వెళ్లి తన కావాల్సిన స్నేహితుల దగ్గర ఒక్కొక్క రోజు ఒక ప్రాంతంలో ఉండడం జరిగిందని ఇందులో భాగంగా మా పోలీసులు వారి తండ్రి ఫిర్యాదు మేరకు మూడు బృందాలుగా విడిపోయి పక్క సమాచారంతో హైదరాబాద్ నుండి మహబూబ్నగర్ వస్తున్న మధ్య మార్గంలో రమేష్ నాయక్ ను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఆందోళనకు కారణమైన వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని సిఐ సైదులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్ ,టాస్క్ స్పోర్ట్స్ ఎస్సై పురుషోత్తం, రామస్వామి, రాఘవేందర్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ పరుశురాం ,పుల్చనాయక్ పరమానందం, రాఘవేందర్ రెడ్డి ,నాగ మల్లయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పేట లో అట్టహాసంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు

ఆకట్టుకున్న పథ సంచలన్
-అడుగడుగునా పూలతో ఘన స్వాగతం
-రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ
-సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్
పళ్ళ హనుమాన్ మందిరం నుంచి శ్రీ గార్డెన్ వరకు కొనసాగిన పథ సంచలన్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ కార్యక్రమాన్ని పళ్ళ హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమై సరాఫ్ బజార్... మెయిన్ చౌక్... సుభాష్ రోడ్... వీర సావర్కర్ చౌరస్తా... సత్యనారాయణ చౌరస్తా... బస్టాండ్ మీదుగా శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. ముందుగా ప్రార్థన తో పథ సంచలన్ ప్రారంభించారు. పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు అడుగడుగునా పూలతో ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. పథ సంచలన్ లో వేలాదిగా స్వయం సేవకులు పాల్గొన్నారు.

**వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం**

సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ పేర్కొన్నారు. శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా




సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరలక్ష్మి సరోదే, నగర సంఘ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తో పాటు స్వయం సేవకులు పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం.... బలరామ రైతు సంఘం....ఘన స్వాగతం... రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు నారాయణపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ చౌక్ వద్ద అలాగే భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో పూలతో స్వాగతం పలికారు. అలాగే పలువురు స్వచ్ఛంద, ధార్మిక సంస్థలు స్వయం సేవకులకు పూలతో స్వాగతం పలికారు.

## రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

**కల్వకుర్తి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకు వ్యతిరేకంగా ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం గద్దె దింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు శనివారం కల్వకుర్తి పట్టణంలో మహబూబ్నగర్ చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోవడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని విమర్శించింది. ఇప్పటికైనా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోరే శక్తులు, ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేశారు.కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని విమర్శించారు. శాసనసభలో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయని తెలిపారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ,



అసమానతలు ఉండాలనీ, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటున్నదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నిం టినీ కాలరాస్తున్నదని విమర్శించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని తెలిపారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లే ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిరదని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీకి పుట్టగతులు లేకుండా చేస్తేనే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, ఆంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాలస్వామి, శంకర్ నాయక్,శివవర్మ, సిపిఎం జిల్లా నాయకులు నాగపూర్ మధు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనుల్లో నాణ్యత లోపం



**జడ్చర్ల, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి** పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్ చెరువు కట్ట ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర కోతలకు గురైంది. కిష్టారం గ్రామ పరిసరంలోని సర్వే నంబర్లు 27, 28, 30ల ప్రాంతంలో కట్ట విభాగం భారీ ఎత్తున కోతలకు గురవడంతో మట్టిపెళుసు బయటపడింది, అనేక చోట్ల పెద్ద పెద్ద లోయలు ఏర్పడి కట్ట ఆకారమే మారిపోయినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, తగిన పర్యవేక్షణ లేకపోవడం, తక్కువ స్థాయి మట్టి, రాళ్లు వాడటం వంటి కారణాలతోనే కట్ట దెబ్బతిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకపోతే, వర్షాల వల్ల కట్టలో ఏర్పడిన పగుళ్లు, నీరు నిల్వ ప్రాంతాల్లో మట్టి చరియలు చోటు చేసుకోవడం వల్ల ప్రాజెక్టు భద్రతపై ప్రశ్నార్థక పరిస్థితి నెలకొంది. ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. స్థానిక రైతులు “ఇంకా రిజర్వాయర్ పూర్తిగా నిండి లేకపోయినా ఇంత పెద్ద నష్టం జరగడం అంటే నిర్మాణ నాణ్యత ఎంత దిగజారిపోయిందో అర్థం అవుతోంది” అని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా కట్ట నిర్మాణానికి కోట్లాది రూపాయల వ్యయం జరిగినప్పటికీ, కేవలం కొన్ని సంవత్సరాల్లోనే ఇంత భారీ కోతలు పడటం నాణ్యతా లోపాలపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది. పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు ఈ విషయంపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు సిద్ధమవుతున్నాయి. ఉదండాపూర్ రిజర్వాయర్, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు ప్రధాన కట్టగా ఉండటంతో, భవిష్యత్తులో పెద్ద నష్టం తలెత్తక ముందే కట్టను పునర్నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రాంతీయులు కోరుకుంటున్నది స్పష్టంగా ఒకటే ం “ప్రాజెక్టు కట్ట నాణ్యతపై సాంకేతిక నిపుణులతో సమగ్ర పరిశీలన జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజల జీవితాధారం అయిన ఈ రిజర్వాయర్ భద్రతను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని ప్రజలు కోరుతున్నారు”

## భవానీ నీ ధైర్యం సూపర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో చోటుచేసుకున్న ఓ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిన్న వయస్సులోనూ అసాధారణ ధైర్యం చూపిన ఓ బాలిక అందరి ప్రశంసలు అందుకుంటోంది.వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ జిల్లా చింత ల్‌లోని భగత్‌సింగ్ నగర్‌లో గురువారం మధ్యాహ్నం ఓ వ్యక్తి చోరీకి యత్నించాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో.. దొంగ పక్కా ప్లాన్ వేసుకుని వచ్చాడు. తాళాలు వేసి లేని ఇంటి తలుపు తెరిచి లోపలికి దూరాడు. భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ 12లో ఉమామహేశ్వరి ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఉదయం ఇంటికి తాళం వేసి పనికి వెళ్లిపోయింది. పైన ఉన్న ఓనర్ కుమార్తె భవాని ఏదో పని మీద బయటకు వెళ్లేందుకు దిగింది. ఇంతలో ఉమా ఇంట్లో తలుపులు కాస్త తెరిచి ఉండటాన్ని గమనించింది. ఆమె పనికి వెళ్లింది కదా ఇంట్లో ఉన్నదెవరో అని ఉమ ఆంటీ అని పిలిచించింది. లోపలి నుంచి సమాధానం రాలేదు. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూసింది. బెడ్‌రూంలో గుర్తు తెలియని వ్యక్తి కనిపించాడు. భవాని రావడాన్ని చూసిన దొంగ కూడా తప్పించుకునేందుకు ఎత్తు వేశాడు. తాను కూడా ఉమా కోసమే వచ్చినట్టు చెప్పాడు. అయితే ఆమె ఇంటికి మీరు ఎప్పుడూ రాలేదని ఎందుకు వచ్చారని ప్రశ్నించింది. వచ్చిన వాళ్లు బెడ్రూమ్‌లో ఏం